గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎస్. రవి కుమార్

సివిల్ మిస్లేనియస్ అప్పీలు సంఖ్య.148/2016

తీర్పు:

ఓ.ఎస్.నెం.37/2015లోని ఐ.ఎ.నెం.847/2015లో VII అదనపు జిల్లా జడ్జి , మిర్యాల గూడ,నల్గొండ జిల్లా 09-12-2015లో జారీ చేసిన ఉత్తర్వును ప్రశ్నించుచూ ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

2. తేదీ. 07-10-2015 నాటి, 'ఈనాడు' తెలుగు దిన పత్రికలో ప్రకటించబడిన బహిరంగ నోటీసు కనుగుణంగా అన్యాక్రాంతము, లేక బదిలీ లేక స్వాధీనత అందచేయుట లేక వేరు విధంగా, మూడవ పార్టీకి, ప్రతివాది నెం.2తో పాటు వారికి అనుకూలంగా చేయకుండా, ప్రతివాది నెం.1ను నిరోధించుటకు, శ్వాశత నిరోధ ఉత్తర్వు అను ఉపశమనము కోరుతూ పైన పేర్కొన్న దావా వేయబడినది. దావా షెడ్యూల్ ఆస్తిలో ఏ భాగమును, మార్కెట్ ధరపై మరియు షరతులకు వ్యతిరేకంగా, దానినే కొనుగులు చేయుటకు దావాదారులను మరియు ప్రతివాది నెం.3నకు మొదటి ప్రతిపాదన ఇవ్వకుండా, మరియు ఓ.ఎస్.నెం.20/2009లోని లోక్ అధాలత్ కేసు నెం.497/2009లో నల్గొండ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, 18-06-2009 అవార్డులో ప్రతివాది నెంబరు.1కు కేటాయించిన ఆస్తి కంటే మించిన మరియు ప్రతివాది నెంబరు.3 యొక్క వాటా యొక్క సరిహద్దులు, ఉమ్మడి సౌకర్యములను దావా షెడ్యూల్ ఆస్తిలోను

ఉన్నాయి.పేర్కొన్న దావాలో, ప్రతివాది నెం.1 ఆమె మనుషులు, ఏజెంటు మరియు ఇతరులను, అన్యాక్రాంత్రము, బదిలీ లేక పిటిషను షెడ్యూల్ ఆస్తిలో కొంత భాగము లేక ఏక మొత్తంగా మూడవ కక్షిదారులకు, లేక ప్రతివాదులు నెం.2లకు స్వాధీనము చేయుట నుండి దావా పెండింగులో ఉండగా నిరోధించుటకు తాత్కాలిక నిషేధ ఉత్తర్వు కోరుతూ దావా దారులు దావాలో ఐ.ఏ.వేసెను.

ఇరు పార్టీలు సమర్పించిన సాక్ష్యముల పరిగణన మీదట అప్లికేషన్ను పాక్షికంగా అనుకూలంగా స్వీకరించెను. మరియు ఇరు పార్టీలను, దావా పరిష్కరించబడు వరకు యధాస్థితిని కొనసాగించవలెనని ఆదేశించెను. మరియు దావాను వీలైనంత త్వరగా పరిష్కరించుటకు ఇరు పార్టీలు సహకరించవలెనని ఆదేశించెను. వ్యాజ్యము 21-04-2016న నా సమక్షమునకు *వచ్చినప్పుడు, ఇరు* పార్టీల నివేదనలు పరిగణించి, లోక అదాలత్ అవార్డు'ఏ''బి' మరియు 'ఎఫ్' షెడ్యూల్ ఆస్తి గుర్తింపు మరియు స్థానికత కొరకు, మండల సర్వేయరు/అర్హత గల సర్వేయర్ సాయంతో సర్వే నిర్వహించుటకు, ఒక అడ్వకేటు కమిషనరును నియమించబడినారు. మరియు భారీయైన వారెంటు కనుగుణంగా అడ్వకేటు కమిషనర్ వారెంటును అమలు చేసి మరియు ప్లానుతో పాటుగా మరియు సర్వేయర్ నివేదికతో నివేదిక దాఖలు చేసెను.

3. దావాదారులు అనగా ప్రస్తుత ప్రతివాదులు 1 మరియు 2ల యొక్క న్యాయవాది, దావా షెడ్యూలు ఆస్తుల గుర్తింపు చేయలేదనియు, మరియు కమిషనరు నివేదికపై అభ్యంతరములను ఇంతకు పూర్వమే వేసినట్లు మరియు అడ్వకేటు కమిషనరు, దావా దావారులు ఇచ్చిన వర్కు మెమో ప్రకారం పని పూర్తి చేయ లేదనియు

వాదించెను.

4. లోక్ అధాలత్ అవార్డు ప్రకారం దావాదారులు 500 చదరపు అడుగులు అధిక స్వాధీనం కల్గియున్నారనియు మరియు అప్లికేషన్లో కోరబడిన క్లెయిమ్ లో మూడు ఉపశమనములు కల్గియున్నదనియు, అది ఆమోదం పొంద జాలదనియు, మరో ప్రక్క అప్పీలుదారుని న్యాయవాది యొక్క నివేదనలు సమర్పించినారు.దీనిపై, దావా నిర్వహించుట, మరియు అందులో కోరబడిన ఉపశమనములు ఇంతకు పూర్వమే నిర్ణయించబడినవనియు, అందువలన అప్పీలుదారుల అభ్యంతరము నిలువ జాలవనియు, దావాదారుల న్యాయవాది నివేదించెను.

5. అడ్వకేట్ కమీషనరు రిపోర్టుతో పాటు అతను తయారు చేసిన ప్లాను మరియు సర్వేయరు యొక్క రిపోర్టు, సాక్ష్య పత్రములను నేను పరిశీలించినాను.

6. ఇప్పుడు, ఇరు పార్టీలు లేవనెత్తన అన్ని వాదనలను, ఇరు పార్టీల పక్షాన సాక్ష్యముల రాబట్టుట ద్వారా, ఎందుకనగా దానికి సాక్ష్యా ధారాలు కావల్సియున్నందున పరిష్కరించవచ్చును.మూడవ కక్షిదారులు ద్వారా ఆస్తి కొనుగులు చేయబడినట్లయితే వారు, దావాదారుల హక్కు అనుభవంలో వారు కలుగచేసుకొన వచ్చుననియు, మరియు దావా దారులకు అడ్డంకులు సృష్టించవచ్చునని. ప్రస్తుతం, దావా దారుల ఒకే బాధ ఇరు పార్టీల వాద ప్రతివాదనలు పరిగణించుచూ, విచారణ కోర్టుకు విచారణను త్వరితంగా చేయుటకు, కాలపరిమితిలో దానిని పరిష్కరించుటకు ఆదేశించుచున్నాను. మరియు ప్రస్తుత అప్పీలు దారు ఏవిధమైన అన్యాక్రాంతము దావా ఫలితము లోబడి యుండుననియు మరియు దావాలో ఇమిడియున్న వివాదమును దావాదారులు లేవనెత్తిక

అభ్యంతరములను ప్రతిపాదిత కొనుగోలుదారునికి తప్పక తెలియ పర్చవలెను. మరియు ఈ పరిశీలనతో ఐ.ఎ.నెం. 847/2015లో 09-12-2015 నాటి సవాలు చేయబడిన ఉత్తర్వును రద్దు చేయుట ద్వారా అప్పీలు పరిష్కరించవచ్చును.

7. ఆ ప్రకారంగా, విచారణ కోర్టును, ఎంతవీలైతే అంత త్వరితంగా ఉత్తర్వు ప్రతి అందిన తేది నుండి ప్రాధాన్యతతో మూడు నెలల వ్యవధిలో, దావాను పరిష్కరించవలేనను ఆదేశముపై అప్పీలు పరిష్కరించబడినది. అప్పీలు దారుని ఏవిధమైన అన్యాక్రాంతము, పైన పేర్కొన్నట్లుగా, దావా ఫలితమునకు లోబడి ఉండునని స్పష్టం చేయబడినది.

8. పెండింగులో ఉన్న పిటిషన్లు ఏవైనా ఉన్నట్లయితే అవి ముగించబడినవి.ఖర్చులు లేవు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

ఎస్. రవి కుమార్, న్యాయమూర్తి

25 జూలై, 2016